# సంక్షేమంలో తెలంగాణ ఆదర్శం

దివ్యాంగులకు ఎక్కడా లేని విధంగా పెన్షన్‌లు

వికలాంగుల పరిషత్ చైర్మన్ వాసుదేవరెడ్డి

పేదలకు అండగా కేసీఆర్ సర్కారు : ఎమ్మెల్యే కందాళ

సంక్షేమం సాగాలంటే కేసీఆర్ రావాలి : డాక్టర్ చంద్రావతి



మాట్లాడుతున్న వికలాంగుల పరిషత్ చైర్మన్ వాసుదేవరెడ్డి

కూసుమంచి, నవంబర్ 9: దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగుల పింఛన్ల విషయంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర వికలాంగుల పరిషత్ చైర్మన్ వాసుదేవరెడ్డి అన్నారు. మండలంలోని జీళ్లచెరువులో ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగ ఉపాధితోపాటు అన్ని రంగాల్లో కేసీఆర్ దివ్యాంగులకు సముచిత స్థానం కల్పించారన్నారు. సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందుతున్నాయన్నారు. ప్రతి దివ్యాంగుడికి బస్‌పాస్, పెన్షన్‌తోపాటు ఇతరత్రా అవకాశాలు కలుగుతున్నాయన్నారు. పాలేరులో కందాళ గెలుపుతో కేసీఆర్‌కు ఓటు వేసినట్లే అవుతుందని, అంతా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

**పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే కందాళ**

సంక్షేమ పథకాల్లో పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందని పాలేరు ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. పాలేరులో దివ్యాంగులకు ఇప్పటికే మోటర్ సైకిళ్లు ఇచ్చామని, మళ్లీ మిగిలిన వారికి ఇస్తామన్నారు. దివ్యాంగుల విషయంలో ప్రభుత్వం ఇప్పటికే పెన్షన్‌లు పెంచారని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు.

**పథకాలు సాగాలంటే బీఆర్ఎస్ రావాలి : డాక్టర్ చంద్రావతి**

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని, అందుకు ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వైరా మాజీ ఎమ్మెల్యే, పాలేరు ఎన్నికల సమన్వయకర్త డాక్టర్ బానోత్ చంద్రావతి అన్నారు. ఆత్మీయ సమ్మేళనంలో మరో సమన్వయ కర్త తాళ్లూరి జీవన్, దివ్యాంగుల నాయకులు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ వీపీ గౌతమ్, ఎన్నికల పరిశీలకుడు తుశార్ కాంత మహంతి



కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు, కలెక్టర్

ఖమ్మం రూరల్, నవంబర్ 9: స్ట్రాంగ్ రూం, రిసెప్షన్ కేంద్రాల పట్ల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. గురువారం మండలంలోని పొన్నెకల్‌లోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాల భవనంలో ఏర్పాటు చేసిన మోడల్ కేంద్రాన్ని ఖమ్మం, పాలేరు ఎన్నికల సాధారణ పరిశీలకుడు తుశార్ కాంత మహంతితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఎన్ని ఈవీఎంలు భద్రపరుస్తున్నారో అడగి తెలుసుకున్నారు. కిటికీలు ఇటుకులతో పూర్తిగా మూసివేసింది, లేనిది పరిశీలించారు. మోడల్ టేబుళ్లు, ఏజెంట్ల టేబుళ్లు, కౌంటింగ్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారి టేబులు, పోస్టల్ బ్యాలెట్ టేబులు, ఏజెంట్ల టేబుళ్లను పరిశీలించారు. అనంతరం కళాశాలలో పాలేరు నియోజకవర్గం స్ట్రాంగ్ రూంలను పరిశీలించారు. అదనపు కలెక్టర్ మధుసుదన్‌నాయక్, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, డీడబ్ల్యూవో టీ సుమ, ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్యాం ప్రసాద్, ఏఈఈ విశ్వనాథ్, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలుపునకు.. మేము సైతం

బీఆర్ఎస్‌లో చేరిన సుబ్లేడు, రఘునాథపాలెం నాయకులు

కండువా కప్పి స్వాగతం పలికిన ఎమ్మెల్యే



బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ మండల అధ్యక్షుడు వెంకటేశ్



ఎమ్మెల్యే కందాళ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన రఘునాథపాలెం గ్రామ నాయకులు

ఖమ్మం రూరల్, అక్టోబర్ 9: కష్టకాలంలో వెన్నంటి ఉండి నిలబడిన ఎమ్మెల్యే కందాళకు అండగా నిలబడుతామని వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. వరుస చేరికలతో సాయి గణేష్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సందడిగా మారింది. తాజాగా గురువారం ఖమ్మం రూరల్ మండలం బీఎస్పీ అధ్యక్షుడు జల్లిపల్లి వెంకటేశ్ తన అనుచరులు మరో 60 కుటుంబాలతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలోని సాయిగణేష్‌నగర్ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళ మాట్లాడుతూ.. కేవలం ఎన్నికలు రాగానే హడావుడి చేసి, మాయమాటలు చెప్పే వారిపట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రలోభాలు, మాయ మాటలకు మోసపోతే ఆ తరువాత గోస పడాల్సిన అవసరం ఉందన్నారు. నిత్యం అందుబటులో ఉండి, ఆపదలో ఆదుకున్న నాయకుడిని గుర్తించి ఆశీర్వదిస్తే వచ్చే ఐదేళ్లు ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. వైస్ ఎంపీపీ దర్గయ్య, ఆనంద్, శంకర్రాజుతో పాటు పలువురు బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

**టీ-పాలెం మండలంలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్**

వారం రోజులుగా తిరుమలాయపాలెం మండలంలోని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతోంది. వందలాది మంది కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే కందాళకు మద్దతు ప్రకటిస్తూ పార్టీలో చేరుతున్నారు. ఇప్పటికే రాజారం, ఆజ్మీరతండ, సోలీపురం, బీరోలు, తిరుమలాయపాలెం, పిండిప్రోలు, మహ్మదాపురం గ్రామాల నుంచి భారీగా బీఆర్ఎస్‌లో చేరారి. కాంగ్రెస్‌తో పాటు బీఎస్పీ పార్టీ ముఖ్య నాయకులు సైతం గులాబీగూటికి చేరిన సంగతి తెలిసిందే. తాజాగా గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో భారీగా చేరారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుబ్లేడుకు చెందిన 55 కుటుంబాలు, రఘునాథపాలెం గ్రామానికి చెందిన మరో 30 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కందాళ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం



కొక్కిరేణి పాఠశాలలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

తిరుమలాయపాలెం, నవంబర్ 9: ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కొక్కిరేణి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గురువారం జరిగిన ఎన్నికల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మన దేశంలో ఎన్నికల నిర్వహణలో ఓటుకు అధిక విలువ ఉన్నదని, మంచి పాలకులను ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి ఓటు ఉపయోగపుడుతుందని వివరించారు. అనంతరం విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కొక్కిరేణి హెచ్‌ఎం శివకుమార్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కూసుమంచి, నవంబర్ 9: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని ఎంపీడీవో రమాదేవి అన్నారు. కూసుమంచిలోని జేవీఆర్ ఇంటర్, డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల సమయంలో ప్రలోభాలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో రామచందర్ రావు, ప్రిన్సిపాల్ శేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శంకర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కారుకు ఓటు.. అభివృద్ధి కొనసాగింపు



ఇంటింటి ప్రచారంలో కందాళ విజయమ్మ

ఖమ్మం రూరల్, అక్టోబర్ 9: మన ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే కందాళను ప్రజలు ఆశీర్వదించి మరోమారు గెలిపిస్తే ప్రతి ఇంటికి సౌభాగ్యలక్ష్మి పథకం ఖాయమని ఎంపీపీ బెల్లం ఉమ, ఎమ్మెల్యే సతీమణి విజయమ్మ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు స్థానిక నాయకులు నారపాటి రమేష్, మైబెల్లి సాహెబ్, వెంపటి ఉపేందర్‌తో కలిసి వరంగల్ క్రాస్‌రోడ్, వెంపటినగర్, శ్రీరాంనగర్, ఆధిత్యనగర్ తదితర కాలనీల్లో కందాళ తనయ దీప్తితో కలిసి విస్తృత ప్రచారం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రతి ఇంటికి వెళ్లి ఆడబిడ్డలు, గృహిణలకు బొట్టు పెట్టి ఓటు అభ్యర్థించారు. గరుడ రమేష్, దాట్ల ప్రసాద్, అట్టూరి వీరబాబు, చక్రాల నాగేశ్వరారవు, ఏపూరి తరుణ్, షేక్ రఫీ, జానీ, రాధాకృష్ణ, చంద్రారెడ్డి, వెంపటి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

★ మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 7993700904, 9849610732, 9182915586.
NTW-315292

**CHANGE OF NAME**

★ I, **RAHEEMUNNISA** (Old name) R/o.H NO 10-4-7/1, RAMANJANEY COLONY, CHUNCHUPALLI, KOTHAGUDEM, BHADRADRI KOTHAGUDEM DIST, TELANGANA. CHANGED MY NAME AS **MOHAMMAD RAHEEMUNNISA BEGUM** (NEW NAME), W/o. ABDUL HAMEED
Kmm

**PLOT FOR SALE**



★ Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.
KMM-NT-320527

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**

★ దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616